# సేవే శ్వాస, ధ్యాస

Sri Kurapati Children Speciality Hospital

## కేతన్ దేశాయ్ యంగ్ లీడర్

# డా.కూరపాటి

### ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అమ్ముల పొదిలో ఆణిముత్యం

(ఖమ్మం, కెరటం న్యూస్) :

"కేతన్ దేశాయ్ యంగ్ లీడర్"! ఈ పేరును కాస్త లోతుగా పరిశీలిస్తే ఇందులో జాతీయ స్థాయి ఖ్యాతి.. ఒక ప్రఖ్యాత రంగంలో జయ కేతనం ఎగురవేసిన గుర్తులు.. యువతను తట్టి లేపే యువ నాయకత్వం, పేదింటి ఆడబిడ్డల చదువుకు తానే ఖర్చులు భరిస్తూ 'భేటీ పడావో..భేటీ బచావో' అనే నినాదానికి సరికొత్త అర్ధాన్ని చూపించిన మానవీయత కనిపిస్తాయి.. అవును.! ఇవన్నీ కలబోసి ఎవరో తమ బిరుదుగా ఆపాదించుకున్నారు అనుకుంటున్నారా..? ఖమ్మం గడ్డపై ఒక యంగ్ లీడర్‌కు దక్కిన జాతీయ స్థాయి ఆత్మీయ పురస్కారం ఇది.. ఓ యువ వైద్యుడి సేవాతత్పరతకు నిలువెత్తు ప్రతీక ఈ "కేతన్ దేశాయ్ యంగ్ లీడర్" అవార్డు.. తన పరిధిని మించి ఒక్క సెకను కూడా సమాజ శ్రేయస్సు గురించి ఆలోచించని వారున్న ఈ రోజుల్లో తన వృత్తి ధర్మాన్ని సమర్ధవంతంగా నిర్వర్తిస్తూనే సామాజిక స్పృహతో జాతీయ స్థాయి అవార్డ్ కొట్టిన యువ వైద్యుడి ఘనత ఇది.. ఇన్ని మాటలు విన్నాక ఆ డాక్టర్ ఎంతటి భుజ బలశాలియో అనుకుంటే పొరపడినట్లే.. ఎలాంటి ఆడంబరాలు లేకుండా బక్కపలుచని దేహంతో, చక్కని ముఖ వర్చస్సుతో, చురుకైన చూపులతో మంత్ర ముగ్ధుల్ని చేసే చిరునవ్వే ఆయుధంగా కనిపిస్తారాయన..! మనం ఇప్పటి వరకు చెప్పుకుంది మన యంగ్ అండ్ డైనమిక్ డాక్టర్, న్యాయవాది కూరపాటి ప్రదీప్ కుమార్ గురించేనండోయ్.!!

"కూరపాటి పిల్లల వైద్యశాల".! ఖమ్మం జిల్లాలో పరిచయం అక్కర్లేని హాస్పిటల్ ఇది. ఇక ఒక్కసారి ఈ ఆసుపత్రి మెట్ల తొక్కిన చిన్నారులైతే ఈ పేరు వింటే కేరింతలే కొడతారు. జిల్లా కేంద్రంలో ఎన్నో పిల్లల

- జాతీయ స్థాయిలో ఐఎంఏ మన్నన పొందిన యువ వైద్యుడిగా గుర్తింపు
- జిల్లాలో తలసేమియా బాధిత చిన్నారుల పాలిట ఆపద్బాంధవుడు
- యువం ఫౌండేషన్ పేరుతో యువతలోని ప్రతిభకు పట్టం
- ప్రపంచ స్థాయిలో టీఎస్‌సీఎస్ దృష్టిని ఆకర్షించిన సేవాతత్పరత
- పేదింటి ప్రతిభావంతుల విద్యకు 'శ్రీకా'రం ఓ మహాయజ్ఞం
- వృత్తి చిన్నారుల వైద్యమైతే ఆయనకు ప్రవృత్తి సామాజిక సేవ
- అనన్య సామాన్యుడు మన డాక్టర్ కూరపాటి ప్రదీప్





ఆసుపత్రులున్నా కూరపాటి పేరు వినగానే ఒక చెప్పలేని ప్రత్యేకత మదిలో మెదులుతుంది. వైద్య సేవల్లో మేటిగా రాణించడం ఆయన స్పెషాలిటీ అయితే సామాజిక సేవలోనూ ముందుండటం ఆయన ప్రత్యేకత. అందుకే ఖమ్మం గుమ్మంలోని కూరపాటి పిల్లల వైద్యశాలకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా కొత్తగూడెం, భద్రాచలం, సూర్యాపేట, నల్గొండ ప్రాంతాల నుంచే కాదండోయ్.! పొరుగు రాష్ట్రాలైన ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్‌ల నుంచి కూడా తల్లిదండ్రులు తమ పిల్లల ను తీసుకొస్తున్నారంటే ఈ హాస్పిటల్‌పై, ఈ ఆసుపత్రిని నిర్వహించే డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్‌పై ఎంతటి నమ్మకం, విశ్వాసం ఉన్నాయో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

### డా.కూరపాటి ప్రస్థానం ఇదీ..

కొందరు ప్రముఖులకు ఇంటి పేరే వంటి పేరుగా మారిపోతుంది. అలాంటి వారిలో మన డాక్టర్, న్యాయవాది కూరపాటి ప్రదీప్ కుమార్ ఒకరు. ప్రస్తుత టీడీపీ పార్లమెంటు సభ్యులు, రాజకీయాల్లో అజాతశత్రువుగా పేరుగాంచిన నిబద్ధత కలిగిన టీడీపీ లీడర్ కూరపాటి వెంకటేశ్వర్లు, హైమావతి దంపతులకు రెండో సంతానమే డా. ప్రదీప్ కుమార్. అక్క ఎల్.ఎల్.బీ పూర్తి చేయగా, మరో సోదరుడు సందీప్ కుమార్ ఎంబీఏ పూర్తి చేసి కన్‌స్ట్రక్షన్ రంగంలో స్థిరపడ్డారు. ప్రదీప్ కుమార్ ప్రాథమిక విద్య విషయానికొస్తే ఒకటి నుంచి థర్డ్ క్లాస్ వరకు ఖమ్మంలోని సెయింట్ జోసెఫ్‌లో చదవగా, 4వ తరగతి నుంచి 10 వరకు వీవీసీ స్కూల్‌లో చదువుకున్నారు. ఆ తర్వాత గుంటూరులోని వికాస్ కళాశాల లో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. ఇక ఎంబీబీఎస్ విద్యను బెంగుళూరులోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌లో అభ్యసించారు. బెంగుళూరులోనే ఎండీ(పిడియాట్రిక్) పూర్తి చేశారు. ఆ తర్వాత ఖమ్మం చేరుకుని 2010 నుంచి 2011వరకు మమత హాస్పిటల్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉంటూ ప్రాక్టీస్ చేశారు. ఒక వైపు వైద్యునిగా బిజీగా ఉంటూనే న్యాయవాది కావాలన్న తన ఆశయాన్ని సాధించేందుకు గాను ఎల్ఎల్‌బీ దిగ్విజయంగా పూర్తిచేశారు.

## సేవే శ్వాసగా డా.ప్రదీప్ ముందడుగు..



వైద్య రంగంలో రోగుల ముక్కు పిండి మరీ కాసులు వసూలు చేసే ఈ రోజుల్లో సేవా తత్పరత కలిగిన ప్రదీప్ కుమార్ నిరుపేదల పక్షపాతిగా నిలిచారు. మేలైన వైద్యం కోసం పిల్లలతో వచ్చి "అయ్యా.. ఈ బిల్లు కట్టడం మాకు చేతైతలేదు.." అని చేతులు జోడిస్తే "ఫర్యా లేదు.." అంటూ ఆశీర్వదించి పంపిన కేసులు కోకొల్లలుగా ఉండటం ఆయన దయా గుణానికి ప్రతీకగా నిలుస్తాయి. ఇక నిత్యం నెత్తుటి యుద్ధం చేసే తలసేమియా చిన్నారుల బాధను తీర్చేందుకు కూరపాటి కంకణం కట్టుకోవడం గొప్ప విశేషంగా అభివర్ణించవచ్చు. ఎండీ గా శిక్షణ పొందుతున్న కాలంలో తలసేమియా చిన్నారుల కన్నీటి గాథను దగ్గరి నుంచి చూసిన ఆయన భవిష్యత్తులో ఎలాగైనా వారి కోసం ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్న సంకల్పాన్ని స్వయంగా స్వీకరించారు. ఆయన కృత నిశ్చయానికి సాక్షీభూతంగానే గడిచిన 9 సంవత్సరాలుగా తలసేమియా చిన్నారుల ను అక్కున చేర్చుకుంటున్న పరిస్థితి మన కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది. 2013 నుంచి నేటి వరకు జిల్లా నలు మూలల్లో తలసేమియాతో బాధపడుతున్న 360 మంది బాధిత చిన్నారులకు ఉచిత కన్సల్టేషన్, వైద్య పరీక్షల సేవలను అందించ డంతో పాటుగా వారికి ప్రతి నెలా ఎక్కిం చాల్సిన రక్తాన్ని అందించే క్రతువును దైవ నిర్ణయంగా భావించి ఎంతో నిబద్ధతతో నిర్వహిస్తున్నారు. దీన్ని ఆయన ఒక మహాయజ్ఞంగా స్వీకరించారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేనేలేదు. ఖమ్మం జిల్లాలో కూరపాటి సేవలు ప్రపంచ ఖ్యాతిని గడించాయని చెప్పడానికి నిదర్శ నంగా వివిధ దేశాల్లో తలసేమియా చిన్నారులకు సేవలందిస్తున్న టీఎస్‌సీఎస్(తలసేమియా సికిల్ సెల్ సొసైటీ) మన యువ దిగ్గజ డాక్టర్ ప్రదీప్ కుమార్ సేవా నిరతిని గుర్తించి టీఎస్‌సీఎస్ తరపు న ఒక ప్రత్యేక(బ్రాంచి) విభాగాన్ని ఖమ్మంలో కూరపాటి నేతృత్వంలో ఏర్పా టు చేసేందుకు అనుమతినిచ్చారు. ఇప్పు డు ఆ విభాగం నుంచే సేవలందు తున్నాయి.

## కూరపాటి సేవల దివిటీ యువం ఫౌండేషన్..



సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతపరిచేందుకు డా.కూరపాటి ప్రదీప్ కుమార్ నెలకొల్పిన 'యువం ఫౌండేషన్' ఆయన సేవల్లో ఓ దివిటీలా వెలుగొందు తోంది. సాధికారత, జాతీయ సమగ్రతల ను నేటి యువతలో పెంపొందించడమే లక్ష్యంగా రూపుదిద్దుకున్న ఈ 'యువం ఫౌండేషన్' కూరపాటి అమ్ముల పొదిలో ఒక ఆణిముత్యంలా నిలుస్తోంది. 2019 లో నెలకొల్పిన ఈ విభాగం కెరీర్ గైడెన్స్, యువతలో దాగి ఉన్న సృజనాత్మకతలను వెలికితీయడంలో కీలక భూమిక పోషిస్తోంది. యువం ఫౌండేషన్‌లో ఇప్పటికి 2500మంది పని చేస్తూండటం అందరికీ ఆశ్చర్యం కలిగించే విషయం. కూరపాటి ప్రదీప్ కుమార్ చేపట్టిన ప్రతి సేవా కార్యక్రమంలోనూ వీరు ముందు నడుస్తూ ఈ ఫౌండేషన్‌ను ఎంతో విజయవంతంగా నడిపిస్తున్నారు. ఆయన ఓ మహా యజ్ఞంలా స్వీకరించిన తలసేమియా చిన్నారుల బాధ్యతను ఈ యువత భుజా న మోస్తూ ప్రతి నెలా వారికి కావాల్సిన రక్తాన్ని సేకరించడంలో భాగస్వాములవుతున్నారు. వీరంతా కరోనా విజృంభిస్తున్న వేళ తొలి లాక్‌డౌన్ సమయంలో వలంటీర్లుగా మారి ప్రజలకు మాస్కులు, శానిటైజర్లను పంపిణీ చేయడం ఒక సాహసం గానే చెప్పుకోవాలి. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఉచిత భోజనాన్ని అందించడం వలస కూలీలు తిండిలేక అలమటించ కుండా వారికి సైతం మూడు పూటలా భోజనాన్ని సమకూర్చడం, నగరంలోని నిరుపేదలకు నిత్యావసర వస్తువుల అందజేత వంటి కార్యక్రమాలను ఎంతో ప్రతి ష్ఠాత్మకంగా తీసుకుని పూర్తి చేశారు. చేసేందుకు ఉద్యోగాలు లేక రోడ్డున పడిన ప్రైవేటు ఉపాధ్యాయులకు సైతం 3 నెలలకు సరిపడా నిత్యావసర సరుకుల అందజేత అలాగే సినిమా కార్మికులు, సాంస్కృతిక విభాగ సభ్యులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేసి ఆపద వేళ వారి ఆకలిని తీర్చగలిగారు. రంజాన్, క్రిస్మస్ పర్వదినాల్లో ఆయా సామాజిక వర్గాల ప్రజలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేసి మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారు. అలాగే రక్త నిధి ద్వారా కూడా కూరపాటి సేవలు విస్తృతమవ్వడం మరో పరిణామం. కరోనా విజృంభిస్తూ మరణాలు సంభవిస్తున్న వేళ కూరపాటి నిర్వహిస్తున్న "విజయశ్రీ" బ్లడ్ బ్యాంకు ద్వారా ప్లాస్మాను సేకరించేందుకు నాటి జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ స్వయంగా ఫోన్ చేసి ప్రదీప్ కుమార్‌ను సంప్రదించడం బ్లడ్ బ్యాంకు సేవలను ప్రస్ఫుటింపజేస్తుంది.

## క్రీడల్లోనూ 'యువం..' అడుగులు



యువం ఫౌండేషన్ పేరుతో క్రీడా పోటీలను కూడా నిర్వహించి కూరపాటి యువతలో ఎంతో క్రీడా స్ఫూర్తిని నింపా రు. ఖమ్మంలో డే అండ్ నైట్ అంతర్జాతీయ మహిళా క్రికెట్ టోర్నీని నిర్వహించి ఔరా.! అనిపించారు. అలాగే సీనియర్, సబ్ జూనియర్, జూనియర్ కేటగిరీల్లో పవర్ లిఫ్టింగ్ పోటీలను సైతం నిర్వహించి పవర్ స్టార్ అనిపించుకున్నారు. అలాగే బాస్కెట్ బాల్ పోటీలను నిర్వహించి యువతలో పోటీ తత్వాన్ని మేల్కొలిపారు. 2015లో ఖమ్మంలో నిర్వహించిన జాతీయ బాలోత్సవ్ కూరపాటి నేతృత్వంలో విజయవంతం కావడం విశేషం.



# జాతీయ స్థాయిలో అవార్డుల పంట..

డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ఖమ్మం జిల్లా నడిబొడ్డున నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు ప్రతీకగా 'కేతన్ దేశాయ్ యంగ్ లీడర్' అవార్డు నిలిచింది. ఖమ్మంలో పిల్లల వైద్యశాలను నడుపుతున్న ప్రదీప్ ఖ్యాతి ఈ అవార్డుతో జాతీయ స్థాయిలో మారుమోగింది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ స్థాయిలో గుర్తించిన అతి కొద్దిమందిలో కూరపాటి ఒకరు కావడం మన జిల్లా వైద్య వృత్తికే గర్వకారణంగా నిలిచింది. ఆయన ఐఎంఏ సెక్రటరీగా ఉన్న కాలంలోనే స్టేట్ ఐఎంఏ ప్రదీప్‌కు 'ఫాస్టెస్ట్ గ్రోయింగ్ బ్రాంచ్' గుర్తింపునిచ్చింది. చిన్నారుల వైద్య నిపుణుడిగా పని సేవలందిస్తూనే సామాజిక సేవా కార్యక్రమాల్లో జాతీయ స్థాయి దృష్టిని ఆకర్షించిన కూరపాటి ప్రదీప్ జీవన శైలిపై ఇటీవల ఒక ప్రముఖ మ్యాగజైన్ కవర్ పేజీలో కథనాన్ని ప్రచురించడం ఆయన గొప్పదనానికి నిదర్శగా నిలుస్తుంది. డా. ప్రదీప్ సేవలకు గాను జాతీయ స్థాయిలో అవార్డులు ఆయనను వెతుక్కుటూ వచ్చాయి. ఇప్పటి వరకూ డా.ప్రదీప్‌ను వరించిన అవార్డులను పరిశీలిస్తే 2017లో ఫిలం థ్రోపిక్ సొసైటీ పాండిచ్చేరి (యానాం) వారిచే 'విశిష్ట సేవా పురస్కార్' అవార్డును సొంతం చేసుకున్నారు. 2017లోనే ఇండి యన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ వారిచే బ్లడ్ డొనేషన్‌కు సహకరించినంద ుకు గాను 'బెస్ట్ మోటివేటర్ అవార్డు'ను అందుకున్నారు. 2018, 2019లలో వరుసగా ఉత్తమ వైద్యుని అవార్డు అందు కున్నారు. 2018లోనే చైల్డ్ లైన్ ద్వారా 'బాలబంధు' అవార్డు అందుకున్నారు. 2018-19లో బాలోత్సవ్‌ను దిగ్విజయం గా నిర్వహించినందుకు గాను 'సేవా రత్న' అవార్డును అందుకున్నారు. 2020లో తెలంగాణ సర్కారు వైద్య రత్న అవార్డును ఇచ్చి ఘనంగా సత్కరించింది. 2022లో తాజాగా 'ఐకాన్ ఆఫ్ ఇండియా' అవార్డును అందకున్నారు. వీటితో పాటు తెలంగాణ రాష్ట్రం తరపున ఇంటర్ నేషనల్ హెల్త్ కేర్ కాన్ఫరెన్స్‌లో 'ఎక్సలెన్స్ ఆఫ్ ది ఇయర్ 2021-22' అవార్డు ఇటీవల న్యూ ఢిల్లీలో జరిగిన అందుకున్నారు. 2022లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా 'బ్లడ్ డోనర్ డే'న 'సేవా అవార్డు'ను అందుకున్నారు.








## కూరపాటి హాస్పిటల్‌కి
# దశాబ్ద కాలంపైబడిన చరిత్ర..

మమత హాస్పిటల్‌లో పని చేస్తూనే 2011 సంవత్సరంలో ఆయన "కూర పాటి పిల్లల వైద్యశాల" పేరుతో ఖమ్మం వైరా రోడ్డులో బాబూరావు పెట్రోల్ బంకు పక్కన సొంతంగా హాస్పిటల్‌ను నెలకొల్పారు. ఇప్పటికీ అదే వేదికగా ఆయన చిన్నారులకు వైద్య సేవలు అందిస్తూ ఖమ్మంలోనే ప్రఖ్యాత వైద్యుడిగా పేరుగాంచారు. దశాబ్ద కాలా నికిపైనే అనుభవం గడించి అధునాతన వైద్య రంగంలో మేటిగా నిలిచారు. తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్య సేవల ను అందించడంతో పాటు పీఐసీయూ, ఎన్ఐసీయూ ప్రత్యేకతలతో చిన్నారుల వైద్య సేవలను నలు దిక్కులా ఇనుమడిం పజేసుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు చుట్టు పక్కల జిల్లాలే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి కూడా వైద్య సదుపాయం కోసం ఖమ్మం జిల్లా కేంద్రం లోని 'కూరపాటి'ని ఆశ్రయిస్తున్నారంటే ప్రదీప్ ఖ్యాతి ఏ స్థాయిలో ఇనుమడించిం దో అర్థం చేసుకోవచ్చు.




# పేదింటి ప్రతిభకు 'శ్రీకా'రం..

నిరుపేద కుటుంబాల్లోని ప్రతిభావం తులైన చిన్నారులను వెలుగులోకి తేవా లన్న ఒక బృహత్తర సంకల్పంతో 'శ్రీకా' అనే ఒక ప్రత్యేక విభాగాన్ని డా.ప్రదీప్ తన స్కూల్ మేట్స్ 15మందితో కలిసి నెలకొల్పారు. అందుకుగాను ఒక బృహ త్తర ఆశయంతో ప్రభుత్వ గుర్తింపుతో ఎన్‌జీఓకు డా.ప్రదీప్ అధ్యక్షులుగా ఉన్నారు. తల్లిదండ్రులు నిరుపేదలై ఉండి వారి కుటుంబాల్లో జన్మించిన చిన్నారులు చదువులో ప్రతిభావంతులైతే వారిని గుర్తించి చదువు చెప్పించే మహోన్నత కార్యక్రమమే ఈ 'శ్రీకా' లక్ష్యం. 'సొసైటీ ఫర్ గర్ల్ ఎడ్యుకేషన్' అనే నినాదంతో పేదింటి విద్యను బతికించాలన్న సత్ సంకల్పంతో కూరపాటి ఈ బృహత్తర విధానాన్ని భుజానికెత్తుకోవడం విశేషం. ఇప్పటికి 13మంది విద్యార్థినులు ఇందులో భాగంగా విద్యనభ్యసిస్తు న్నారు. వీరిలో ఒకరు ఎంబీబీఎస్ చదువు తుండటం గొప్ప పరిణామం.